## క్లుప్తంగా

### లక్కంపల్లి సెజ్‌ను పరిశీలించాలి

పెర్కిట్: యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే నందిపేట మండలం లక్కంపల్లి సెజ్, ఆర్మూర్ పట్టణంలోని లెదర్ పార్కును పరిశీలించాలని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు శనివారం ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డికి అంకాపూర్‌లో వినతిపత్రం అంజదేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో లక్కంపల్లి సెజ్, లెదర్ పార్కులు ఏర్పాటైనట్లు తెలిపారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేదలు, వికలాంగులకు అవకాశాలు కల్పించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

### ఇంటి పన్నులు చెల్లించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. పట్టణంలోని 36 వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శనివారం ఇంటి పన్ను వసూలు చేశారు. మున్సిపల్ అధికారులు దత్తా రెడ్డి, మహేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఎస్సీ వర్గీకరణలో లోపాలను సవరించాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణలో లోపాలున్నాయని, వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లను అన్ని కులాలకు సమానంగా పంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఈ నెల 4 నుంచి 10 వరకు మాదిగల డిమాండ్ల సాధనకు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాలూర మండల కేంద్రంలో డప్పు ప్రదర్శనతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు భూరే శంకర్, దిలీప్, రెడ్డి శ్యాంరావు, నగేశ్, సుభాశ్, చంటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి)లో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, పల్లకీసేవా చేపట్టారు. ఆదివారం స్వామి వారి కల్యాణం ఉంటుందని అన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

### ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ దొండి రమణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



మోర్తాడ్: మండలంలోని ధర్మోరాలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శనివారం ఘనంగా చేపట్టారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణకర్త ముస్కు అనూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ భూములకు రోడ్డు నిర్మించండి



ఆర్మూర్: ఆర్మూర్ రైల్వేలైన్ కారణంగా వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలకు రోడ్డు సౌకర్యం కోల్పోయిన మామిడిపల్లి రైతులు కోటపాటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో ఎంపీ అర్వింద్‌ను శనివారం కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కల్వర్టు నుంచి అప్రోచ్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి అండర్ బ్రిడ్జి రోడ్డును నిర్మించాలని, జ్ఞానజ్యోతి స్కూల్ సమీపం నుంచి అరవింద్‌నగర్ కాలనీకి లెవెల్ క్రాసింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీ కల్వర్టు నుంచి రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లెవెల్ క్రాసింగ్ కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. రైతులు పాటక్ నర్సారెడ్డి, తూర్పు చిన్న రాజన్న, దొనకంటి సాయారెడ్డి, లక్కారం పోశెట్టి, మల్యాల పోశెట్టి, వెలమల మల్లయ్య, ముత్యాల గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

### సంతలో బైక్‌చోరీ

నవీపేట: మండల కేంద్రంలో శనివారం జరిగిన మేకల సంతలో ఓ బైక్‌చోరీకి గురైంది. నిజామాబాద్ మండలం మల్లారంకు చెందిన బొంకని దిలీప్ జీపీ కార్యాలయం ఎదుట తన బైక్‌ను పార్క్ చేసి మేకల కొనుగోలుకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో తడగామ కాలనీకి చెందిన గైని చిన్న సాయిలుకు చెందిన బైక్ జీపీ కార్యాలయం ఎదుట గత నెల 23న చోరీకి గురైంది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.


బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


ఎడపల్లిలో జిల్లా జడ్జి సునీత కుంచాలను సన్మానిస్తున్న ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ సభ్యులు


ఆర్మూర్ కోర్టులో కేక్ కట్ చేస్తున్న జడ్జి నసీం సుల్తానా, న్యాయవాదులు


డొంకేశ్వర్‌లో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# మహిళా సంక్షేమానికి కృషి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు
- మహిళా ఉద్యోగులు, సిబ్బందికి సన్మానం

సాక్షి నెట్‌వర్క్: మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు, సిబ్బందిని అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు సన్మానించారు. పాఠశాలల్లో విద్యార్థుల తల్లులకు పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**మహిళా సాధికారతే ప్రభుత్వ సంకల్పం**

బోధన్/ నవీపేట: మహిళల సాధికారతే ప్రభుత్వ సంకల్పమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలో, నవీపేటలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ముందుగా మహిళలతో కేక్ కట్ చేయించారు. ప్రభుత్వ వివిధ శాఖల మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నూడా చైర్మన్ కేశవేణు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, నగేశ్‌రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


రుద్రూర్ పీఎస్‌లో సిబ్బందిని సన్మానించిన సీఐ, ఎస్సై


ఆలూర్‌లో జీపీ, వైద్య సిబ్బందిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


రెంజల్: సాటాపూర్‌లో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న జీపీ కార్యదర్శి, ఉద్యోగులు


కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లో..


బోధన్‌లో డాక్టర్ సాల్విన్‌కాంత్‌కు మొక్క అందజేస్తున్న ఆర్టీసీ డీఎం శ్రీనివాస్


నందిపేటలో పోలీస్ సిబ్బందితో కాంగ్రెస్ నాయకులు


ఆర్మూర్ నలంద హైస్కూల్‌లో..


కోనసముందర్‌లో..


ఆర్మూర్: లోటస్ స్మార్ట్ పాఠశాలలో..


నందిపేటలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు


బోధన్: ఇందూర్ పాఠశాలలో..


ముప్కాల్‌లో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీవో


సాలూరలో జీపీ ఉద్యోగులు, కార్మికులను సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్ జనార్దన్


నవీపేటలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


బోధన్ ఎస్టీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులతో సామాజిక సేవకురాలు గుర్రాల సరోజనమ్మ, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ సభ్యులు


రుద్రూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

# రాజీమార్గమే రాజమార్గం

- ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్
- లోక్ అదాలత్‌లో 1,171 కేసుల పరిష్కారం

బోధన్‌టౌన్: బోధన్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1,771 కేసులు పరిష్కారం అయ్యాయి. కోర్టులో ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్ సమక్షంలో ఎంవోవోపీ కేసులు 2 పరిష్కారం కాగా రూ. 19లక్షల80 వేలు రికవరీ అయ్యాయి. రెండు ఈపీ కేసులు పరిష్కారం కాగా రూ. 60 వేలు, ఒక క్రిమినల్ కేసు పరిష్కారమైంది. వీటితో పాటు బ్యాంక్‌కు సంబంధించిన కేసులు 49 పరిష్కారం కాగా రూ. 28లక్షల23వేలు రికవరీ అయ్యాయి. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజిత ఆధ్వర్యంలో 51 కేసులు పరిష్కారం కాగా రూ. 4లక్షల14వేలు రికవ రీ అయ్యాయి. అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయి శివ ఆధ్వర్యంలో 114 కేసులు పరిష్కారమయ్యాయి. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ శేష తల్పసాయి ఆధ్వర్యంలో 1552 కేసులు పరిష్కారం కాగా రూ. 13లక్షల6వేల437 ఆదాయం సమకూరింది. రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్ అన్నారు.

**ఆర్మూర్‌లో 2,071 కేసులు..**

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 2,071 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి నెల్లి సరళ, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ సమక్షంలో సివిల్, హెచ్‌ఎంవోపీ, ఈపీ, సీసీ, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, న్యాయవాదులు భూపతి రెడ్డి, జగన్, శ్రీధర్, మురళీధర్, రాజేశ్వర్, బ్యాంక్ అధికారులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.


బోధన్ కోర్టులో లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు


ఆర్మూర్‌లో..

### రెంజల్‌లో ఉచిత వైద్య శిబిరం

రెంజల్: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని ఇండస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ తన్నీరు ప్రసాద్‌రావు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కీళ్ల, నడుపు నొప్పులతో బాధపడుతున్న వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం వైద్యుడు ప్రసాద్‌రావును ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భూమయ్య, ఆస్పత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి స్నానంతో రోగ నిరోధకశక్తి


రుద్రూర్ యోగా హాల్ వద్ద యోగాసనాలు వేస్తున్న సాధకులు

రుద్రూర్: మట్టి స్నానంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పతంజలి యోగా సమితి సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథ్ మహజన్ తెలిపారు. మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మట్టి స్నానం (మడ్ బాత్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మహజన్ మాట్లాడుతూ మట్టి స్నానంతో బీపీ, షుగర్, హృదయ, చర్మ సంబంధిత రోగాలు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో యోగా సమితి అధ్యక్షులు కేవీ మోహన్, మంచాల శ్రీనివాస్, పాట్టి శ్రీనివాస్, పురుశోత్తం, పుట్టి ప్రకాశ్, సాయిలు, లలేందర్, అంబం రాములు, రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### పాత చీరలే పంటకు రక్షణ



బాల్కొండ: పాతచీరలే పంటకు రక్షణగా మారుతున్నాయి. మండలంలోని జలాల్‌పూర్, నాగాపూర్ గ్రామాల రైతులు పంట భూముల్లో అధికంగా కూరగాయాలను సాగు చేస్తున్నారు. వాటిని అడవి పందుల భారీ నుంచి కాపాడుకునేందుకు పంట చుట్టూ పాత చీరలను కడుతున్నారు. దీంతో లోపలికి అడవి పందులు, ఉడతలు రాకుండా రక్షణగా ఉంటున్నాయి.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | రాక్షస(తెలుగు)-1.45<br>సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.20, 10.10<br>నారి(ది ఉమెన్)(తెలుగు)-7.35 |
| స్క్రీన్-2 | సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(తెలుగు)-10.15, సివంగి(తెలుగు)-1.30, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-4.10, 7.20, 10.30 |
| స్క్రీన్-3- | ఛావా(తెలుగు)-10.00, 4.20, కింగ్స్మన్(తెలుగు)-1.20,7.40, 10.40 |
| స్క్రీన్-4 | ఛావా(తెలుగు)-12.20, 7.00, ఛావా(హిందీ)-3.40, 10.20 |

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | ఛావా(హిందీ)-11.00,4.40,10.30<br>ఛావా(హిందీ)-1.45, 7.40 |
| స్క్రీన్-2 | సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30<br>నారి(తెలుగు)-4.40<br>రా.. రాజా(తెలుగు)-10.30 |
| స్క్రీన్-3 | జిగేల్(తెలుగు)-11.00<br>కింగ్స్మన్(తెలుగు)-1.30, 7.30<br>రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.40, 10.20 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | ఛావా(తెలుగు)-10.00<br>కింగ్స్మన్(తెలుగు)-1.20, 7.40<br>రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40 |
| స్క్రీన్-2 | సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15<br>ఛావా(హిందీ)-1.30, 10.50<br>సివంగి(తెలుగు)-4.50<br>ఛావా(తెలుగు)-7.30 |
| స్క్రీన్-3 | రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25<br>ఛావా(తెలుగు)-1.35<br>మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50<br>కింగ్స్మన్(తెలుగు)-10.45 |
| స్క్రీన్ -4 | నారి(తెలుగు)-10.35<br>మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10<br>సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30<br>రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20 |
| లలితామహల్ | సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు |
| దేవి | మజాకా(తెలుగు) |
| నటరాజ్ | రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ |
| విజయ్ | ఛావా (తెలుగు) |

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 140 |
| | | లైవ్ | 90 |
| స్కిన్‌లెస్ | 160 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 88,800 | వెండి(కిలో) | 1,01,200 |
| 22 క్యారెట్స్ | 81,400 | | |

– నిజామాబాద్ బిజినెస్

# నిలిచిన పోస్టుమార్టం సేవలు

- ఫోరెన్సిక్ వైద్యుడు లేక ఇబ్బందులు
- జిల్లా సరిహద్దు నుంచి ఆర్మూర్ ఆస్పత్రికి మృతదేహాల తరలింపు

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం సేవలు గత రెండేళ్లుగా నిలిచిపోయాయి. దీంతో పోస్టుమార్టం కోసం మృతదేహాలను ఆర్మూర్‌లోని ప్రభుత్వానికి తరలిస్తున్నారు. మండల కేంద్రంలో ఆస్పత్రి ప్రారంభమైన నాటి నుంచి పోస్టుమార్టం సేవలు అందుబాటులో ఉంది. కానీ గత రెండేళ్లుగా ఫోరెన్సిక్ వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ఆ సేవలు నిలిచిపోయాయి. బాల్కొండ మండలంతో పాటు ముప్కాల్, మెండోరా మండలాల్లో ఎవరైనా చనిపోతే పోస్టుమార్టం కోసం బాల్కొండకు తరలించేవారు. ప్రస్తుతం ఆ సేవలు అందుబాటులో లేదు. దీంతో నిర్మల్ జిల్లా సరిహద్దు మండలమైన మెండోరా నుంచి ఆర్మూర్‌కు మృతదేహాలను తరలించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కుటుంబ సభ్యులు కోల్పోయి దుఃఖంలో ఉండడం ఒక్క ఎత్తయితే మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించడం మరో ఎత్తు అవుతోంది. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి బాల్కొండ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం సేవలను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**వైద్యసేవలు అంతంత మాత్రమే..**

బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలూ అంతంత మాత్రంగానే అందుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో ఇప్పటికి రెగ్యులర్ వైద్యులు ఒక్కరూ లేరు. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చి సేవలు అందిస్తున్నారు. పాలకులు స్పందించి పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


బాల్కొండ ప్రభుత్వాసుపత్రిలోని పోస్టుమార్టం గది

**ఫోరెన్సిక్ వైద్యుడు లేక పోవడంతో..**

ఆస్పత్రిలో ఫోరెన్సిక్ వైద్యుడు అందుబాటులో లేరు. దీంతో పోస్టుమార్టం సేవలను నిలిపి వేశాం. ఫోరెన్సిక్ వైద్యుడు వస్తే పోస్టుమార్టం కొనసాగే అవకాశం ఉంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము.

– డాక్టర్ శ్రుతి, వైద్యాధికారి, బాల్కొండ